మొబైల్ ఫోన్ల అప్పగింత

ఫోన్లను అప్పగిస్తున్న ఎస్‌హెచ్‌వో రఘుపతి

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 22 : నిజామాబాద్ ఒకటో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను ట్రేస్ చేసి, 18 మంది బాధితులకు ఎస్‌హెచ్‌వో రఘుపతి శనివారం ఫోన్లు అప్పగించారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

రుద్రూర్, ఫిబ్రవరి 22 : ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని అన్నారు. ఆయన వెంట రుద్రూర్ ఎస్సై సాయన్న, ఎంఈవో శ్రీనివాస్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మాలధారులకు వంట పాత్రల అందజేత

పొతంగల్, ఫిబ్రవరి 22 : మండలంలోని హంగర్గ గ్రామంలో హనుమాన్ మాలధారులకు సామాజిక సేవాకర్త ఎంఏ.హకీమ్ వంట పాత్రలను శనివారం అందజేశారు. మాలధారులకు భిక్ష సమయంలో వినియోగించేందుకు రూ. 20 వేల విలువ చేసే వంట పాత్రలను అందజేసినట్లు దాత తెలిపాడు. కార్యక్రమంలో షేరు, రాములు, చిట్టెపు శంకర్, నర్సింలు, ఈర్వంత్, గురుస్వామి రాజు, మాలధారులు పాల్గొన్నారు.

ఢిల్లీల్లో ఆర్చరీ ఫెడరేషన్ సమావేశంలో పాల్గొన్న ఈగ సంజీవ్‌రెడ్డి

సమావేశంలో పాల్గొన్న ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఆర్చరీ ఫెడరేషన్ ఆలిండియా ఉపాధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి

సారంగపూర్, ఫిబ్రవరి 22 : దేశ రాజధాని ఢిల్లీల్లో ఆర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఆర్చరీ ఫెడరేషన్ ఆలిండియా ఉపాధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అర్చరీ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర సచ్‌దేవ్, ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి డాక్టర్ జైరెస్ పాల్, సహ కార్యదర్శి గుంగన్ అబ్రోల్, తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్, వివిధ రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- జక్రాన్‌పల్లి పాఠశాలలోని పోలింగ్ కేంద్రం పరిశీలన

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 22 : ఈనెల 27న శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం సందర్శించారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలను పరిశీలించారు. అంతకుముందు మునిపల్లిలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్‌రూముతోపాటు బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. బియ్యం బస్తాలకు ట్యాగ్ లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్.. సివిల్ సప్లయీస్ డీఎంతో మాట్లాడి ప్రతి బ్యాగ్‌కు ట్యాగ్ ఉండేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

హాస్టల్‌లో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ అంకిత్

విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 22 : మండలంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని అడిషనల్ కలెక్టర్ అంకిత్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా కంప్లయింట్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని వార్డెన్‌ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రాత్రి వసతిగృహంలోనే నిద్రించారు. శనివారం ఉదయం పిల్లలకు అందించిన అల్పాహారం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ బాలుర వసతి గృహ సిబ్బంది ఉన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్

కంఠేశ్వర్, ఫిబ్రవరి 22 : ఆస్తి పన్ను వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నగరంలో పేరుకుపోయిన ఆస్తి పన్ను, మొండి బకాయిలను కచ్చితంగా వసూలు చేయాలని, సకాలంలో విధులకు హాజరై నిర్దేశ లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిందలు వేయడం కాదు.. చర్చకు రావాలి

సమావేశంలో ఆధారాలు చూపుతున్న పాలకవర్గ సభ్యులు

కోటగిరి, ఫిబ్రవరి 22 : ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నష్టాలతో పాటు అవినీతి అక్రమాలు జరిగాయని తరచూ అభాండాలు వేస్తూ సంఘ ప్రతిష్టను కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎత్తొండ విండో మాజీ అధ్యక్షుడు సోమశేఖరరావు దెబ్బతీయడం మానుకోవాలని.. నిజనిజాలు తెలియాలంటే చర్చలకు రావాలని ఎత్తొండ వ్యవసాయ సహకార సంఘం తాజా మాజీ అధ్యక్షుడు అశోక్‌పటేల్ సవాల్ విసిరారు. కోటగిరి మండల కేంద్రంలో అశోక్‌పటేల్‌తో పాటు సంఘ సభ్యులు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2017- 2018 నాటికి సుమారు రూ.7.30 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నదని తెలిపారు. అదే సమయానికి సుమారు కోటీ 16 లక్షల రూపాయల నష్టాల్లో ఉన్నదన్నారు. 2014-2015లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది పేర్ల మీద ధాన్యం కొనుగోలు చేసినట్లు ట్రక్‌షీట్‌లు రాసినట్లు ఉన్నదన్నారు. వీటికి సంబంధించి రూ.73,31,800 సిబ్బంది ఖాతాలో పడగా.. ఆ మొత్తాన్ని ఎక్కడికి మళ్లించారో ఆయనకే తెలియాలన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా ట్రక్‌షీట్లు రాసి మొత్తాన్ని మాయం చేశారని ఆరోపించారు. తాము బాధ్యతలు తీసుకునే సమయానికి సంఘంలో కేవలం రూ.రెండున్నర కోట్ల విలువ చేసే ధాన్యం

విలేకరుల సమావేశంలో ఎత్తొండ సహకార సంఘ సభ్యులు

నిల్వ ఉన్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. తడిసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సివిల్ సప్లయీస్‌కు పంపిచామని తెలిపారు. మిగతా కొంత ధాన్యాన్ని రిజెక్ట్ చేయడంతో బయట విక్రయించి గత పాలకవర్గం చేసిన అప్పులను వడ్డీతో సహా చెల్లిస్తూ వచ్చామని గుర్తు చేశారు. మాజీ చైర్మన్ హయాంలో అవినితి జరగకుండా 51 ఎంక్వయిరీలపై ఎందుకు స్టే తెచ్చుకున్నారని ప్రశ్నించారు. మాజీ చైర్మన్ హయాంలో జరిగిన తప్పుల నుంచి తప్పించుకోవడం కోసమే తమపై ఆరోపణలు చేస్తూ బురద జల్లుతున్నారని ఆరోపించారు. సంఘం నష్టాల్లో ఉన్నదని మాజీ చైర్మన్ ప్రచారం చేయడంతో ధాన్యం రాకుండా పోయిందన్నారు. సంఘం నష్టాల్లో ఉందంటూ తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని, చర్చకు వచ్చి తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తాజా మాజీ చైర్మన్ ఆశోక్‌పటేల్‌తో పాటు పాలకవర్గ సంఘ సభ్యులు లింగయ్య, పోశెట్టి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అరచేతిలో వైకుంఠం చూపుతున్న కాంగ్రెస్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వినాయక్‌నగర్/ బోధన్, ఫిబ్రవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపుతున్నదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. నిజామాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో, బోధన్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కులగణనతో బీసీల భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉన్నదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వం ఏర్పడి 400 రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని పేర్కొన్నారు. దేశంలో ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వస్తున్నవి, వచ్చేది గాడిద గుడ్డేనని విమర్శించారు. కాంగ్రెస్ 14నెలల పాలనలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప.. ఆచరణలో సెక్రటేరియట్ గడప కూడా దాటడం లేదన్నారు. ఉపాధ్యాయులకు ప్రతి నెలా సక్రమంగా జీతాలు ఇవ్వలేని స్థితిలో సర్కారు ఉన్నదని తెలిపారు. ఆయా సమావేశాల్లో ఎంపీ ధర్మపురి అర్వింద్, నిర్మల్, నిజామాబాద్ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించింది

- రేపు ఇందూరుకు సీఎం రేవంత్‌రెడ్డి రాక
- ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి

కంఠేశ్వర్, ఫిబ్రవరి 22 : బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో మూడు సార్లు అధికారంలోకి వచ్చినా నిరుద్యోగులను విస్మరించిందని ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాకేంద్రానికి ఈనెల 24న సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారని తెలిపారు.

టీయూ ప్రిన్సిపాల్‌గా ప్రవీణ్ నియామకం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 22 : తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ప్రవీణ్ మామిడాలను నియమిస్తూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు శనివారం ఉత్తర్వులు అందజేశారు. ప్రస్తుతం అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రవీణ్ గతంలో బయోటెక్నాలజీ విభాగాధిపతిగా, పాఠ్య ప్రణాళిక సంఘం చైర్మన్‌గా, పరీక్షల నియంత్రణాధికారిగా, ఫారిన్ రిలేషన్స్, ఐక్యూఏసీ, యూజీసీ విభాగాలకు డైరెక్టర్‌గా, రాష్ట్ర ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ విభాగంలో జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు.

టీయూ కంట్రోలర్‌గా సంపత్‌కుమార్..

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 22 : తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిగా ఆచార్య కె.సంపత్‌కుమార్‌ను నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ యాదగిరి రావు నియామక ఉత్తర్వులు అందించారు. కె.సంపత్‌కుమార్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌లో ఆచార్యులుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఈయన విశ్వవిద్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో అప్లాయిడ్ స్టాటిస్టిక్స్ హెడ్‌గా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, పీఆర్వోగా, నోడల్ ఆఫీసర్‌గా, పరీక్షల నియంత్రణాధికారిగా, వైస్ ప్రిన్సిపాల్‌గా, పబ్లికేషన్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 22 : మండలంలోని బీబీపూర్ శివారులో 44వ నంబర్ జాతీయరహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతిచెందాడు. ఎస్సై ఆరిఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ముజాహిద్‌నగర్‌కు చెందిన నలుగురు కారులో హైదరాబాద్ నుంచి వస్తుండగా బీబీపూర్ తండా వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈప్రమాదంలో షేక్ అబ్దుల్లా రహమాన్(25) అక్కడికక్కడే మృతిచెందగా.. సయ్యద్ అయూబ్ అలీ (46) హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మరో ఇద్దరు గాయాలతో చికిత్స పొందుతున్నారు.

నీటి శుద్ధి కేంద్రం పరిశీలన

నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్మూర్ బల్దియా కమిషనర్

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 22: ఆర్మూర్ పట్టణానికి నీటిని సరఫరా చేసే తాగు నీటి శుద్ధి కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అవసరమైన మరమ్మతులు చేయిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ భూమేశ్వర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నవీన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGAREDDY DISTRICT AT : L.B. NAGAR
O.S.NO. 346 OF 2024

Between:
Edara Vamsi Krishna Chowdary ...Plaintiff
AND
EVK Projects Private Limited & Ors. ...Defendants
To
Sri Malkapuram Ramesh Reddy, S/o. M.Venkat Reddy, Aged about 51 years, Occ: Business, R/o. H.No. 1-1-305/8, Sai Krupa Nagar, Vinayak Nagar, Nizamabad-503 001.

The Plaintiff filed the above suit O.S.No. 346 of 2024 in the Court of the Hon'ble III Additional District and Sessions Judge, Ranga Reddy District, at L.B. Nagar, and the Hon'ble Court ordered notice by publication. You are the Defendant No. 6 in the above-mentioned case is required to take notice that the above matter stands posted on 11-03-2025 before the Hon'ble III Additional District and Sessions Judge, Ranga Reddy District, at L.B. Nagar, you all are required to appear either in person or through advocate on the above-mentioned date at 10.30 AM; else the Hon'ble Court will proceed with ex-parte in your absence.

// BY THE ORDER OF THE COURT //
M/s. Avadhani & Associates,
K.VIJAYA BHASKER REDDY
V.SOUBHAGYA VALLI
SANJAY KAMLE, Advocates

చెరువులో పడి వ్యక్తి మృతి

మోర్తాడ్, ఫిబ్రవరి 22: శెట్‌పల్లి గ్రామానికి చెందిన భీమన్న(55) శనివారం స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. కూలీ పనిచేసుకుంటూ ఆసరాగా ఉన్న భీమన్న చనిపోవడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి తమ్ముడు రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎడపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న బోధన్ డీఈ ముక్తార్ అహ్మద్

ఆలూర్‌లో పొలంబాట నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు

ట్రాన్స్‌కో బోధన్ డీఈ ముక్తార్ అహ్మద్

ఎడపల్లి, ఫిబ్రవరి 22: వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని విద్యుత్‌శాఖ బోధన్ డీఈ ముక్తార్ అహ్మద్ అన్నారు. ఎడపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓవర్‌లోడ్ కారణంగా ఇబ్బందులు తొలగించేందుకు ఎడపల్లిలో రూ.10లక్షల వ్యయంతో రెండు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. రాబోయే వేసవి సందర్భంగా విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా బోధన్ డివిజన్‌లో 150 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 24 గంటలు నిరంతరాయంగా వ్యవసాయానికి, గృహావసరాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే ధ్యేయంతో విద్యుత్‌శాఖ పనిచేస్తుందని చెప్పారు. విద్యుత్ విషయంలో సీఎండీ వరుణ్ రెడ్డి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మార్చి నెలలో విద్యుత్ సరఫరాలో కొంత ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ, ముందస్తు చర్యలు చేపట్టామని రైతులు, వినియోగదారుల ఆందోళన చెందవద్దని సూచించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపివేసే సమయాల్లో ప్రజలు విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు. ఎడపల్లిలో విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన విద్యుత్‌శాఖ అధికారులకు గ్రామంతరపున గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోల మల్కారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎడపల్లి ఏఈ కిశోర్ రెడ్డి, స్థానిక సింగిల్ విండో, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోల మల్కారెడ్డి, రాజా రెడ్డి, గంగాధర్, జమాల్‌తోపాటు ట్రాన్స్‌కో సబ్ ఇంజినీర్ జావీద్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, లైన్‌మన్ పవన్ కుమార్, జేఎల్ఎం లక్ష్మణ్, డీకే గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్‌లో పొలం బాట..

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 22: ఆలూర్‌లో విద్యుత్ శాఖ అధికారులు శనివారం పొలంబాట నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈ రమేశ్ పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ సరఫరా, వోల్టేజీ నియంత్రణ, బోరు మోటర్ల భద్రతపై సూచనలు చేశారు. విద్యుత్ విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రవణ్ కుమార్, లైన్‌మన్ గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో బైక్ చోరీ

ఎడపల్లి, ఫిబ్రవరి 22: ఎడపల్లిలోని సాయిబాబా మందిరం వద్ద శనివారం మధ్యాహ్నం ప్రదీప్ అనే వ్యక్తికి చెందిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సదరు వ్యక్తి మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేశాడు. బయటికి వచ్చి చూసే సరికి బైక్ కనిపించలేదు. సాయంత్రం వరకు పలు ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో 11మందికి గాయాలు

మెండోరా, ఫిబ్రవరి 22: తూఫాన్ వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లాకు చెందిన పలువురు కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని బుస్సాపూర్ వద్ద శనివారం తెల్లవారుజామున వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అందులో ఉన్న 11 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 22: ఆర్మూర్ పట్టణంలోని రాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, కిచెన్ శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతోపాటు విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

మెరుగైన విద్యను బోధించాలి

బోధన్ రూరల్, ఫిబ్రవరి 22: విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని ఎంఈవో నాగయ్య అన్నారు. శనివారం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులు చదువుకుంటారని, వారికి మెరుగైన విద్యను అందించడం ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యమన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు.

26న కేదారేశ్వరాలయంలో లక్ష దీపోత్సవం

మాక్లూర్ (నందిపేట్), ఫిబ్రవరి 22: నందిపేట్‌లోని కేదారేశ్వర శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26వ తేదీన లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆశ్రమ సొసైటీ బాధ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లక్షాపదహారు రుద్రాక్ష మాలలతో అర్చన, అభిషేకం ఉంటాయని పేర్కొన్నారు. హంపీ పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య హంపీ విరూపక్ష విద్యారణ్య భారతీ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగుతాయని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రికెట్ టోర్నీ విజేతకు బహుమతుల ప్రదానం

టోర్నీలో రన్నర్‌గా నిలిచిన బట్టాపూర్ జట్టుకు కప్‌ను అందజేస్తున్న సంఘ సేవకులు

ఏర్గట్ల, ఫిబ్రవరి 22: మండలంలోని బట్టాపూర్ గ్రామంలో ఐదు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నీ శనివారం ముగిసింది. టోర్నీలో 15 జట్లు పాల్గొన్నాయి. విజేతగా నిలిచిన నాగంపేట్ జట్టుకు రూ.పదివేలు, రన్నర్‌గా నిలిచిన బట్టాపూర్ జట్టుకు రూ.ఐదు వేల నగదుతోపాటు కప్పులు అందజేశారు. గ్రామానికి చెందిన సమాజ సేవకుడు బాంపల్లి రాజు రెడ్డి, మూడ్ దయానంద్ బహుమతులను అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో ప్రవీణ్ యాదవ్, నరేందర్ యాదవ్, అజీమ్, వర్షిత్ గౌడ్,కే ప్రశాంత్ రెడ్డి, సాయి, సాయికృష్ణ, పవన్ గౌడ్, సతీశ్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే వేముల పరామర్శ

కమ్మర్‌పల్లిలో నరేందర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల

మోర్తాడ్/ ఏర్గట్ల, ఫిబ్రవరి 22: నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి, మోర్తాడ్, భీమ్‌గల్, ఏర్గట్ల మండలాల్లో శనివారం పర్యటించిన మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పలువురిని పరామర్శించారు. బీఆర్ఎస్ కమ్మర్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నరేందర్ అమ్మ ఇటీవల మరణించగా.. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు, గుండ్ల మల్లేశ్ అమ్మ చనిపోవడంతో రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. చౌట్‌పల్లిలో మారునర్సయ్య అమ్మ, కోనాసముందర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింబాద్రి కాలం చేయడంతో బాధిత కుటుంబాన్ని, మోర్తాడ్‌లో తెలంగాణ ఉద్యమకారుడు గోలిబార